విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 10, డిసెంబర్ 2023

వైసీపీ పేదల పార్టీ కాదు.. భూ కబ్జాల పార్టీ..

నేతల కనుసన్నల్లోనే కార్పోరేషన్ స్థలాల ఆక్రమణ..
డిప్యూటీ మేయర్ ఇంటికి కూతవేటు దూరంలోనే అన్యాక్రాంతం..
వైసీపీ నేత బంధువు బొట్టు రాముడే కబ్జాకు కీలకం..
జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి..
సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లా కేంద్రంలో కోట్ల రూపాయలు విలువ చేసే కార్పోరేషన్ స్థలాల కబ్జాపై ఉన్నతాధికా రులు జోక్యం చేసుకోవాలని వైసీపీ నేతల కనుసన్నల్లోనే ఆక్రమ ణలు జరుగుతున్నాయని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. శ్రీరాములు మాట్లాడుతూ నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ నుండి ఎన్‌టిఆర్ మార్గ్, సెంట్రల్ పార్క్ స్థలాలు యథేచ్ఛగా కబ్జాకు గురౌతున్నా అర్బన్ ఏమ్మెల్యే సహా, నగర మేయర్, కమిషనర్, ప్రజాప్రతినిధులు ఇతర సంబంధిత అధికా రులు మొద్దునిద్ర పోతున్నారని ఘాటుగా విమర్శించారు. 1985 లో నాగలింగమ్మ అనే మహిళ సర్వే నెంబర్ 179/1లో 1 ఎకరా 39 సెంట్లలో తారక రామ కొట్టాల సమీపంలో 44 సెంట్లు 80 అడుగుల రోడ్డు కోసం ఇచ్చిందని స్పష్టం చేశారు. అయితే అదే స్థలాన్ని వైసీపీ నేత బంధువు బొట్టు రాముడు నకిలీ డాక్యు మెంట్లు సృష్టించి కోర్టులో 16 నుండి 18 కోట్లకు రివార్డు పొందాడని గుర్తుచేశారు. నకిలీ వ్యవ హారం పసిగట్టిన అప్పటి నగర కమిషనర్ వీవీవీఎన్ మూర్తి అసలు యజమానుల వారసులను తెరపైకి తెచ్చి హైకోర్టులో పిటిషన్ వేయించి కబ్జాను అడ్డుకోవడమే కాకుండా ప్రభుత్వ సొమ్మును కాపాడగలిగారని గుర్తు చేశారు. ఇటీవల 20 రోజుల నుండి వైసీపీ నేత బంధువు బొట్టు రాముడు అనే భూ కబ్జా దారుడు అధికార పార్టీ నేతలతో కలిసి 80 అడుగుల రోడ్డులో ఉన్న స్థలాన్ని కుదించి భారీ స్తంభాలు నాటడమే కాకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్, నగర మేయర్, కమిషనర్‌లకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఏ మాత్రం స్పందన లేదని ఏకరువు పెట్టారు. సెంట్రల్ పార్క్ స్థలం ఎప్పటి నుండో కబ్జాకు గురైందని వెంటనే రీ సర్వే చేయించి చర్యలు తీసుకోవాలని 30 రోజుల క్రితం కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేశామని అయితే సర్వే చేయించారే గాని అసలు విషయం బయట పెట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సెంట్రల్ పార్క్ స్థలం రీ సర్వే అంశాన్ని బహిర్గతం చేయాలని వైసీపీ నాయకుడు సాక్షాత్తు నగర మాజీ

మేయర్ రాగే పరశురామ్ సతీమణి కార్పొరేటర్ మణి కౌన్సిల్‌హాల్‌లో బైఠాయించి నిరసన తెలిపినా, సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టినా ఇప్పటి వరకు సంబంధిత అధికారులు సర్వేను బయట పెట్టడంలేదని మండి పడ్డారు. నగర డిప్యూటీ మేయర్ ఇంటికి కూత వేటు దూరంలోనే ఈ కబ్జా వ్యవహారం జరుగుతోందని నగరాభివృద్ధిలో ప్రగల్భాలు పలికే ఆయన ఎందుకు స్పందిం చడం లేదని సూటిగా ప్రశ్నించారు. నగరంలో జరుగుతున్న కబ్జాలపై ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవా లని శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సంతోష్ కుమార్, నగర నాయకులు అల్లిపీర, ఎల్లుట్ల నారాయణ స్వామి, చాంద్ బాష, మున్నా, ఖాజా, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్ బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే అనంత

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : నగరం లోని అశోక్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శనివారం పరిశీలించారు. అశోక్‌నగర్ మొదటి క్రాస్‌కు వెళ్లేందుకు దారి సరిగ్గా లేకపోవడంతో అధికారులతో మాట్లాడారు. ఇక్కడ వాహన రాక పోకలు సాగేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. అందుకు అనుగుణం గా అలైన్‌మెంట్ చేయాలన్నారు. అదేవిధం గా బ్రిడ్జి పక్కన డ్రెయినేజీని పరిశీలించి మురుగునీరు సాఫీ గా ముందుకు సాగేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ సైఫుల్లా బేగ్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్, నగరపాలక సంస్థ ఈఈ సూర్యనారాయణ, డీఈ సుభాష్, వైసీపీ నేతలు ఆలమూరు శ్రీని వాసరెడ్డి, రవి, జావీద్ ఉన్నారు.

కేరళ కమ్యూనిస్టు నేత కనం రాజేంద్రకు సీపీఐ నేతల ఘననివాళి..

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: సీపీఐ కేరళ రాష్ట్ర కార్య దర్శి కనం రాజేంద్రకు ఆపార్టీ నాయకులు శని వారం ఘన నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో ఆపార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో ముందుగా కామ్రేడ్ కనం రాజేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి,నగర కార్యదర్శి శ్రీరాములు,రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుళ్ళాయ్ స్వామి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపిర, నాయ కులు ధనుంజయ, శ్రీనివాసులు, చాంద్‌బాషా, కాజా, శ్రీనివాసులు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

శింగనమల ఎస్‌ఐగా పి.విజయభాస్కర్

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్‌ఐగా పి.విజయభాస్కర్ బాధ్యతలు స్వీకరించారు డీఎస్పీ వెంకట శివారెడ్డి ఆదేశాల మేరకు దిశా పోలీస్‌స్టేషన్ నుండి బదిలీపై శింగన మలపోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించి నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరి రక్షణ ధ్యేయంగా పనిచేస్తానన్నారు. మండలంలో ఎవరైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాంసాహారం వద్దు- శాఖాహారం ముద్దు..

మహాకరుణ శాకాహార ర్యాలీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ 30వ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం పట్టణంలో మూగజీవుల పరిరక్షణ కోసం మహా కరుణ శాఖాహార ర్యాలీని నిర్వహించారు. మాంసాహారం వద్దు శాఖా హారం ముద్దు అనే నినాదాలతో బారీ ర్యాలీ చేపట్టారు . అనంతరం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ, బ్రహ్మర్షి జి.వెంకటేష్ గురువుల ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్వాస మీద ధ్యాస అంటే ధ్యానం అని, మాంసాహారం వద్దు శాఖాహారం ముద్దు అని, మానవజాతి భూమి మీదకు వచ్చిన తర్వాత మొట్టమొదట ఆకులు, అలమలు, పండ్లు తిని జీవించాడని. కాలం మారుతున్న తరుణంలో మాంసాహారంగా మారాడని, మాంసం తినడం వల్ల నష్టాలు ఉన్నాయన్నారు. మానవ మనగడ కొన్ని వేల సంవత్స రాలు జీవించాలంటే శాఖాహారం భుజించాలని అన్నారు. మాంసాహారం వల్ల అనేక నష్టాలు కలుగుతాయని, శాఖాహారం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మానవులు పూర్తిగా శాకాహారంగా మారినప్పుడే మానవజాతికి ఒక అర్థం ఉంటుందని తెలిపారు. జంతువులలో అనేక దేవుళ్ళు నిక్షితమై ఉంటారని, కావున జంతు హింస మహా పాపమని అన్నారు. వాడవాడల్లో పిరమిడ్‌లు ఏర్పాటు చేయాలని, నకల జనులకు ధ్యానం గురించి తెలియజేసి నేర్పించాలన్నారు. ధ్యానం సర్వరోగ నివారిణి, ధ్యానం సకలభోగకారిణి, ధ్యానం సత్య జ్ఞానప్రసాదిని

ర్యాలీ నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులు

తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం లోబ్‌సాంగ్ రాంపా పిరమిడ్ ధ్యాన కేంద్రంలో సంత్ సదానందగిరి మహారాజ్, ఆత్మవిధానంద సరస్వతి ఆధ్యాత్మిక, భగవద్గీత ఉపన్యాసాలను చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: నగరం లోని పలు డివిజన్లలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు 44,2వ డివిజన్లలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల గురించి నాయకులు వివ రించి గ్యారంటీ బాండ్లను అందించారు. చంద్ర బాబునాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప యూనిట్ ఇం చార్జ్ రామునాయక్ 44 డివిజన్ అధ్యక్షుడు గద్దం మహేష్ 60వ బూత్ ఇంచార్జి వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు సీపీఐ సమావేశాన్ని విజయవంతం చేయండి..

సిపిఐ మండల కార్యదర్శి సనప నీలపాల రామకృష్ణ

విశాలాంధ్ర-ఆత్మకూరు: కామ్రేడ్స్, ప్రియమైన మిత్రులారా- ఈనెల డిసెంబర్ 10వ తేదీ ఆది వారం ఉదయం 10:30 గంటలకు వికే ఆదినారాయణరెడ్డి భవనంలో,, 3 టౌన్ పోలీస్‌స్టేషన్ పక్కన, భారత కమ్యూనిస్టు పార్టీ- సిపిఐ జిల్లా సమితి సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావే శాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీలపాల రామకృష్ణ కోరారు. ఈ సమావేశానికి ఏపీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్, కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ , డి.జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, పాల్గొంటున్నారు. ఆత్మకూరు మండలం కార్యదర్శులు, చొరవ తీసుకొని మండల కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు,ప్రజా సంఘాల నాయకులు, శాఖ కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులందరూ హాజరవుతున్నారు

అధికార పార్టీ అండతో వందలాది మంది శనగ రైతులకు కుచ్చుటోపీ

విశాలాంధ్ర-కణేకల్లు: అధికారం ఉందికదా అని పప్పుశెనగ రైతులకు అధికార పార్టీ నాయకులు కుచ్చుటోపీ వేశారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలం పరిధిలో కనేకల్ క్రాస్‌లో శనివారం ఆయన పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ అండతో దొంగ వ్యాపారులు రైతుల వద్ద కోట్ల రూపాయలు దండుకున్నారని ఆయన మండిపడ్డారు. వైసీపీ ముసుగులో ఉండే ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, మరో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి సోదరుడు ఎర్రస్వామి రెడ్డి వీరిద్దరు అధికార పార్టీ సహకారంతో రూ.20 కోట్లు ఎగ్గొట్టిన విషయం పేపర్లో వచ్చిన కథనం కాదా అని ఆయన ప్రశ్నించారు. వందలాది మంది రైతులు ఎండనక వాననక శ్రమించి కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి మార్కెట్లో మంచి ధర పలికినప్పుడు వారి వద్ద కొనుగోలు చేయడం మీ నగదు మొత్తం పూల్లో పెట్టి ఇస్తానని నమ్మబలికి ఆ రైతు ఉత్పత్తులను అన్ని తెగ తెంపులు చేసుకొని రైతు నోట్లోకి మట్టు

కొట్టడం సరైన పద్ధతికాదన్నారు. వైసిపి నాయకులకు మరో దారి లేదని అంటున్న రైతులు, హానకన హల్లు గ్రామంలో కృష్ణారెడ్డి, సోమశేఖర్ రెడ్డి అనే కుటుంబ సభ్యులు కలిసి సెనగ పంట రైతులకు మూడు కోట్లుకు ఐపీ నోటీసులు పంపినది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా మాల్యం గ్రామం సర్పంచ్ నరసమ్మ కుమారుడు తిప్పారెడ్డి, కూడా 15 కోట్లుకు, 200 మంది రైతులను మోసం చేసినది మరో నిజం కాదా అన్నారు. మండలంలో దాదాపు 300 మంది రైతుల శ్రమించి పండించిన పంటను మోసం చేసి కుటుంబాలకు అన్యాయం చేసిన నాయకులు మీ వైసిపి వాళ్ళు కాదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాపు ఇప్పటికైనా స్పందించి, వీరి మీద కేసులు పెట్టి, వారు సొమ్మును రిటన్ ఇప్పించే బాధ్యత మీకు తీసుకోవాలని, మీకు ఏమి తెలియదంటూ సాకులు చెప్పడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా స్పందించి వారి మొత్తంను తిరిగి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ లాలెప్ప, కళేకర్తి సుదర్శన, హనకనహాళ్ ఎస్‌కె. మల్లికార్జున, ఆది, సలీమ్, వేలూరు మరియప్ప, అనిల్, నాగరాజు, ముజ్జు, వన్నూరుస్వామి, అబ్దుల్ పాల్గొన్నారు.

పంచాయతీ పబ్లిక్ స్థలాలను వెంటనే కాపాడండి

అన్యాక్రాంతమైన స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామ పంచా యతీ పరిధిలో పంచాయతీకి చెందిన పబ్లిక్ స్థలాలను బహిరం గంగా కొందరు వ్యక్తులు అమ్మకాలు కొనుగోలు చేస్తున్న సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ ఆ పార్టీ నాయకులు రంగారెడ్డి, జ్ఞానమూర్తి తెలిపారు. శనివారం గ్రామపంచాయతీ స్థలాలు అన్యాక్రాంతమైన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఎల్పీ నంబర్ 13/94 పంచాయతీ పబ్లిక్ స్థలాన్ని ఒక వ్యక్తి కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని ఆ లేఔట్‌లో 14 సెంట్లు స్థలం ఉండగా మూడు సెంట్లు కార్మికుల భవనానికి కేటాయించారని మిగతా స్థలం రహదారి కోసం వదలగా ఆ స్థలాన్ని కూడా అమ్మకాలు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నా యన్నారు. దాని పక్క ఉన్న రోడ్డు పక్కనే ఉన్న 19 సెంట్లు పబ్లిక్ స్థలాన్ని ఒక టీ బంకు, శాశ్వత రేకుల షెడ్డును కొంతమంది వ్యక్తులు నిర్మించు కున్నారని. దీనిపై కూడా అధికారులు స్పందించడం లేదన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ వారు పబ్లిక్ స్థలాన్ని విచ్చలవిడిగా అమ్ముకుంటున్న ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం శోచ నీయం అన్నారు. ఇప్పటికైనా పబ్లిక్ స్థలాలను స్వాధీనం చేసుకుని కాపాడాలని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న రూ.1.50 కోట్ల కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

మెస్ చార్జీలను రూ.1200 నుంచి రూ.1800కు పెంచాలి
జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి
హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలి
ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో హాస్టల్ సర్వే
ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య కుల్లాయస్వామి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసంత గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా హాస్టల్లో సర్వేలో భాగంగా ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హాస్టల్ సర్వేలు చేస్తూ హాస్టల్ నిద్రలు చేస్తున్నారని తెలిపారు అందులో భాగంగా అనంతపురం నగరంలో ఈరోజు డిఆర్‌డిఏ వద్ద ఉన్న ఎస్సీ హాస్టల్ లో సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుల్లాయిస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు గత సంవత్సరం డిసెంబర్ నుండి ఇప్పటివరకు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం అందించలేదని తెలిపారు ఒక్కో విద్యార్థికి 150 రూపాయలు చొప్పున ప్రతినెల చెల్లించేవారు అలా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పెండింగులో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు 1కోటి50 లక్షల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో మెనూ మాత్రం విపరీతంగా పెంచారు కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచలేదని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న మెస్ చార్జీలు 1200 విద్యార్థులకు ఏమాత్రం సరిపోవని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను 1800 కు పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశా ఇంతవరకు ఒక్క రూపాయి విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు తక్షణమే హాస్టల్ మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రతి విద్యార్థికి ట్రంకు పెట్టెలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు.. అయితే ఐదు సంవత్స రాలు గడిచిన ఇంతవరకు విద్యార్థులకు ఎక్కడా ట్రంకు పెట్టెలు ఇవ్వలేదని తెలిపారు. ప్రస్తుత చలికాలంలో విద్యార్థులకు బెడ్ షీట్లు మాత్రమే ఇచ్చారు. తక్షణమే కార్పెట్లు ఇవ్వాలని కోరారు. ప్రతి హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రస్తుతం వర్షాకాలం వల్ల విపరీతంగా దోమలు ఉండడంతో విద్యార్థులకు జ్వరాలు రావడం జరుగుతా ఉంది విద్యార్థుల ఆరోగ్యాలు దృష్టి ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం దోమ తెరలు అందజేయాలని తెలి

పారు. జిల్లావ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టుల భర్తీ చేయాలన్నారు. హాస్టల్లలో వర్కర్లు లేక చాలా ఇబ్బందులు పడతా ఉన్నారు వర్కర్లను కూడా తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద మధ్యతరగతి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహా ధర్నా కార్యక్రమానికి పిలుపునిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి మంజు నగర నాయకులు పవన్ సామ్యూల్ రారాజు అశోక్ సునీల్ పాల్గొన్నారు.

సియూ ఏపిలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (సియూఏపి), రాజనీతి శాస్త్ర విభాగం, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, పర్యావరణ సంస్థ, కౌన్సిల్ ఫర్ ఎర్త్ లీడర్ షిప్ అండ్ సస్టైనబిలిటీ (సెల్స్) సహకారంతో- "క్లైమేట్ గవర్నెన్స్ ఎట్ క్రాస్ రోడ్స్ పొజిటింగ్ ఇండియా విథిన్ గ్లోబల్ రెస్పాన్స్ ఆఫ్టర్ సిఒపి 27" అనే అంశంపై ఒక రోజు జాతీయ సింపోజియం నిర్వ హించింది. సియూ ఏపి రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఆచార్య సి.షీలారెడ్డి ప్రారంభోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. అతిథులు కె.పురుషోత్తంరెడ్డి, నరసింహారెడ్డి ఆచార్య షీలారెడ్డి సం క్షిప్తంగా పరిచయం చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గవ ర్నింగ్ బాడీఆఫ్ ఎర్త్ సెంటరుకు చైర్మన్‌గా ఉన్న ఆచార్య కె.పురు షోత్తం, కీలకోపన్యాసం చేస్తూ పర్యా వరణవాద చరిత్రను, సంస్థాగత నిర్మాణంలో భారతదేశం చేస్తున్న కృషిని ప్రపంచ దేశాల చొరవను ప్రత్యేకంగా వివరించారు.

డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సమూల వాతావరణ మార్పునకు కారకాల వంటి ఆందోళన కలిగించే ప్రధాన అంశాలను ప్రస్తావించి, పటిష్టమైన సంస్థలను రూపొందించాల్సిన అవసరాన్ని తెలియ జేశారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య హనుమాన్ కెన్నెడ, రాజనీతిశాస్త్ర విభాగం అధ్యాపకులు శ్రీ రామకృష్ణారెడ్డి, డాక్టర్ పంకజ్ కుమార్,డాక్టర్ సుభద్ర మహారాణాతో పాటు విశ్వవిద్యాలయంలోని ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

27 నుంచి మున్సిపల్ కార్మికుల 'సమ్మె'

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30 సవరించి సిల్డ్,అన్ స్కిల్డ్,సెమీ స్కిల్డ్ వేతనాలు పెంచాలని, డ్రైవర్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే పార్క్ వర్కర్లు,స్కూల్ స్వీపర్లకు తదితరులకు హెల్త్ అలవెన్స్ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లించాలని, కరోనా విపత్తులో పనిచేసే మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షలు చెల్లించాలని పేర్కొన్నారు.

ఉద్యోగాల భర్తీ.. వైసీపీ ఓట్ల డ్రామా

ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ కుల్లాయస్వామి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ రానున్న తరుణంలో.. జగన్ ప్రభుత్వం గ్రూప్ 1, గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాల పేరుతో డ్రామా ఆడుతుందని మండి పడ్డారు. అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్న ఎన్ని సంవ త్సరాలు నోటిఫికేషన్ ఎందుకు విడుదల చేయ లేదని పేర్కొన్నారు. ఈ 5 సంవత్సరాల కాల యాపన చేసి ఇప్పుడు ఎన్నికల ముందు జాబ్ నోటిఫికేషన్ హడావుడిగా విడుదల చేసి ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. గ్రూప్ -1, ప్రిలిమ్స్ మార్చి 17న, గ్రూప్ -2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25న జరుగుతాయని ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఆ తరువాత మెయిన్స్‌కు 3 నుంచి 6 నెలల సమయం ఇచ్చారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ప్రిలిమ్స్ మాత్రమ్ జరుగుతాయి. ఫలితాలు ఎన్నికలు తరువాతే వచ్చే అవకాశం ఉంది. నోటిఫికేషన్ విడుదల చేసి కనీసం విద్యార్థులకు సరైన సమయం ఇవ్వకుండా తొందరగా పరీక్షలు ఏర్పాటు చేయడం సరైనది కాదన్నారు. ప్రస్తుతం వైసీపీ అధికారంలో పరీక్షలు నిర్వహించి రేపు మరి ప్రభుత్వం మారితే విద్యార్థుల పరిస్థితి ఏమని తెలిపారు. ప్రిలిమ్స్ పరీక్షా తేదీని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. నిజంగా ఉద్యోగాలు భర్తీ చేయాలన్న చిత్త శుద్ధి ఉంటె గ్రూప్స్ నోటిఫికేషన్ విడుదలు చేసేందుకు నాలుగున్నర సమయం ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. తక్షణమే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని గ్రూప్ వన్, గ్రూప్ టు పరీక్ష తేదీని వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

మూడు గోల్డ్ మెడల్స్ సాధించిన గుత్తి పిఆర్‌ఆర్ కాలేజ్ విద్యార్థి..

విశాలాంధ్ర-జేఎన్‌టీయూఏ: గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పిఆర్‌ఆర్ ఎంబీఏ కళా శాల విద్యార్థి ఎస్కేయూ నివర్సిటీ నిర్వహిస్తున్న ఆటల పోటీలలో అనంత పురం ఎస్కేయూ గ్రౌండ్‌లో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో పిఆర్‌ఆర్ ఎంబిఏ కళా శాల మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి జె.జయసాయి, సుభాష్ రన్నింగ్‌లో 400 మీటర్స్ ప్రథమ స్థానం విజేతగా, 800 మీటర్స్‌లో ప్రథమ స్థానం విజేతగా, త్రో డిస్క్ ప్రథమ స్థానం ప్రతిభ చాటి మూడు గోల్డ్ మెడల్స్‌ను కైవసం చేసుకుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్ తెలిపారు. అనంతరం కళాశాల చైర్మన్ డా.పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి సింధూర, క్యాంపస్ ఇంచార్జ్ సంతోష్‌రెడ్డి, ఎం.శ్రీకాంత్‌రెడ్డి, కళాశాల ప్లేస్మెంట్ ప్రతినిధి బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సిందే...

-పేదలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు

సిపిఎం నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-గోరంట్ల : మండలంలోని పాలసముద్రం క్రాస్ వద్ద గల ప్రభుత్వ స్థలంలో ఇల్లు లేని పేదలకు వెంటనే ఇంటి పట్టాలు మరియు మంజూరు చేసి ఇళ్ల స్థలాలు చూపించాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించలేదని శనివారం స్థలంలో సిపిఎం జెండాలతో వెళ్లి పాయలు వేయడానికి ప్రయత్నించడంతో రెవెన్యూ అధికారులు మరియు పోలీసులు వెళ్లి విచారణ జరిపి విలులేని పేదలకు పట్టాలు ఇచ్చేవరకు స్థలంలోకి వెళ్ళరాదని నిర్మాణ పనులను అడ్డుకున్నారు, దీంతో పోలీసులకు పేదలకు సిపిఎం నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది, పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిలోకి రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది చేరుకొని తక్షణం అందరూ ఖాళీ చేయాలని లేనిపక్షంలో కేసులు పెడతామని తహశీల్దార్ హెచ్చరించారు. జోక్యం చేసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దన్న మాట్లాడుతూ ఇళ్ళ స్థలాలు కోసం పేదలు దరఖాస్తు చేసుకొని నెల రోజులు అవుతున్న ఇంతవరకు ఆన్లైన్ నమోదు చేయలేదని ఆరోపించారు, 3 రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి పట్టించుకోలేదని ప్రశ్నించారు. పేదలు గుడిసెలు వేస్తే అన్ని అన్యక్రాంతం అని అడ్డుకుంటున్నారని మండి°పడ్డారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పెద్దన్నను అరెస్ట్ చేయడానికి పోలీస్ బృందం ప్రయత్నించగా ప్రజలందరూ అడ్డుకున్నారు, ఇండ్ల స్థలాల విషయంలో దరఖాస్తుదారులకు పట్టాలు ఉన్నవారికి స్వాధీన అనుభవంలో ఉన్నవారికి ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,

కార్యక్రమంలో వ్య.కా.సం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్య క్షులు హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు, సిపిఎం మండల నాయకులు కొండా వెంకటేశులు, కళ్ళు రామకృష్ణప్ప, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు వజీర్, లక్ష్మీనారాయణ, నారాయణ, అంజలి, వెంకట లక్ష్మమ్మ, లక్ష్మీదేవమ్మ, రామ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

14,15న ఆశ వర్కర్లు వంటావార్పుతో నిరసన

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 14,15 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 36 గంటల వంటావార్పుతో నిరసన తెలుపుతున్నట్లు సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షుడు సాంబశివ, ఆశల యూనియన్ ప్రధాన కార్యదర్శి సౌభాగ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డాక్టర్ కృష్ణయ్యకు ధర్నాపై వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ, ఆశా వర్కర్ల కనీస వేతనం చెల్లించాలని, పని భారాన్ని తగ్గించాలని, 10 లక్షలు గ్రూప్ బీమా సౌకర్యం కల్పించాలని, పదవీ విరమణ సమయంలో ఐదు లక్షల ఇవ్వాలని, 62 సంవత్సరాల రిటైర్మెంట్ జీవోను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు అలాగే ఇల్లు నిర్మించాలని, కోవిడ్ సమయంలో మరణించిన ఆశల కుటుంబాలకు 10 లక్షలు ప్రకటించాలని, మృతి చెందిన కుటుంబంలో అర్హులైన వారికి ఆశలుగా ఉద్యోగం కల్పించాలని, అధికారుల ఒత్తిళ్లు తమపై మానుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షురాలు మంజుల, సహాయ కార్యదర్శి కళావతి, చెన్న కృష్ణమ్మ, గాయత్రి, సిఐటియు కార్యాలయ సెక్రటరీ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమను అన్నివిధాలా అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-ఎన్‌పికుంట: ప్రభుత్వాలు రాయలసీమను అన్ని విధాల అభివృద్ధి చేయడం నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎన్ పికుంట రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గూటిబైలు పంచాయతీ తిమ్మమ్మ మర్రిమాను లో ఆర్‌సిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ సి పి స్థాపించి ఏడు సంవత్సరాలు పూర్తిచేసుకుని ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. రాయలసీమకు వెనుకబాటుతనంపై రాయలసీమకు రావలసినటువంటి నీళ్లవాటా అనేకసార్లు ప్రశ్నించినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. రాయలసీమ నుండి 8 మంది ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి, రాష్ట్రపతి రాయలసీమ ప్రాంతం ప్రాతినిథ్యం వహించిన కూడా రాయలసీమకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాయలసీమ అభివృద్ధికై రాయలసీమ సాధనకై 2016 డిసెంబర్ 9వ తేదీన రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో గంగన్న, గొందిపల్లి గంగాద్రి, తిరుపాలు, నరసింహులు, రవణప్ప పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలి

ధర్మవరం సైక్లింగ్ అండ్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని ధర్మవరం సైక్లింగ్ అండ్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు (డిసివిసి) తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల కాలేజీ గ్రౌండ్‌లో స్వచ్ఛ మైదాన్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసివిసి గౌరవ అధ్యక్షులు గోరకాటి పెద్దారెడ్డి, ముఖ్య అతిథులుగా సిద్ధి రాజేష్, కౌన్సిలర్ గజ్జల శివ, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర డిసివిసి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసివిసి ప్రయోజనాలు, విధి విధానాల గురించి వివరించారు. అనంతరం పాఠశాల గ్రౌండ్‌లో గేట్లు ఏర్పాటు చేయడానికి అయ్యే ఖర్చు రూ.20 వేలు విరాళం ఇచ్చిన సిద్ధి రాజేష్‌ను, డిసివిసి కమిటీ ఘనంగా సన్మానించారు. తదుపరి సాయి నగర్లో గల షిరిడి సాయి సేవా సమితి వారు 100 మందికి అల్పాహారం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఫిజికల్ డైరెక్టర్‌కు మున్సిపల్‌శాఖ కమిషనరుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అండ్ మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

చెన్నకేశవ స్వామికి కార్తీక మాసం పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శనివారం చివరి కార్తీక మాసం కావడంతో తెల్లవారుజాముననే స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించామని అర్చకులు భాను ప్రకాష్ మకరంద బాబు కోనేరా చార్యులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ స్వామివారికి భక్తులు, దాతల ద్వారా వచ్చిన పూలను చక్కగా అలంకరించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఉదయం ప్రాతక్కాల ఆరాధనలు పూర్తి చేసిన పిదప విశేషంగా పూలంగి సేవ నిర్వహించి, కేరళ పంచమా వాద్యాల నడుమ శ్రీవారికి నవవిధ హారతులను సమర్పించారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పిస్తాం..

విశాలాంధ్ర-ధర్మవరం: అర్హత గల వారందరికీ ఓటు హక్కును తప్పనిసరిగా కల్పిస్తామని తాహసీల్దార్ యుగేశ్వరీ దేవి తెలిపారు. చివరి గడువు శనివారం ఉండటంతో ఓటర్ జాబితాను పరిశీలించారు. అనంతరం ఎన్నికల అధికారులు, సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ శనివారం చివరి రోజు కావడంతో ఆన్లైన్ ద్వారా నియోజకవర్గంలో ఫారం-6లో రమారమి 381 దరఖాస్తులు, ఫారం-7 లో 616, ఫారం-8లో 201 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటన్నింటినీ ఏడు రోజులు లోపల విచారణ జరిపి అందరికీ న్యాయం చేస్తామన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు పొంది, మంచి నాయకున్ని ఎన్నుకోవాలని తెలిపారు.

తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు న్యాయం

టీడీపీ రాష్ట్ర కుంచిటీగ ఒక్కలిగ సాధికార సమితి అధ్యక్షులు పాండురంగప్ప

విశాలాంధ్ర - అగళి : మండలం హల్లికెర గ్రామములో సీనియర్ నాయకులు సంపత్ కుమార్ స్వగృహం లో బీసీల పో రుబాట కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార సమితి అధ్యక్షులు వి య%శీ% పాండురంగప్ప మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరగాలన్న అభివృద్ధి జరగాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే బీసీ కులాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయన్నారు. గత నాలుగున్నర సంవత్సర కాలంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి బీసీ కులాల పైన బీసీ నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి బీసీలను అన్ని రంగాల్లో అణగాదొక్కారన్నారు. బీసీ లందరూ ఎకతాటిపై వచ్చి మడకశిర నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అలాగే నారాచంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ ప్రభుత్వం వల్ల 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేరుకు మాత్రమే కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరికి కూడా బీసీలకు రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామన్న, రైతు కార్మిక కార్యకర్త గంగాధర్, శివారెడ్డి, సీనియర్ నాయకులు ముకుందప్ప, మాజీ చెరువు ఆయకట్టు అధ్యక్షులు రామన్న, మాజీ టిడిపి లీడర్ తిప్పేస్వామి,రంగనాథప్ప, శివన్న,నాగరాజ్, వార్డ్ మెంబర్ నాగరాజ్,దొడ్డ బీరప్ప, కాంతరాజ్, జయన్న,హరీష్, జగదీష్ గౌడ్,వీరన్న, లక్ష్మమ్మ, చెరువు ఆ యకట్టు అధ్యక్షులు గాయత్రమ్మ, లక్ష్మమ్మ, సీనియర్ నాయకురాలు నేత్రమ్మ,నాగేంద్రప్ప, సీనియర్ నాయకుడు కా టప్ప, లింగరాజు, పంచాయతీ మాజీ అధ్యక్షులు రంగనాథ్ నాగరాజు, వి శేఖర్ ఆయకట్టు మాజీ మెంబర్లు లక్ష్మమ్మ,అనితమ్మ,శారదమ్మ, పద్మావతి,తిప్పే స్వామి, మాలింగప్ప,చంద్రప్ప, దేవరాజు,లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ సేవలు అనన్యమైనవి...

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రంగన్న అశ్వత్త నారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ దేశానికి విశిష్టమైన సేవలు చేసి దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రంగన్న అశ్వత్త నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. తదుపరి సోనియా గాంధీ చిత్రపటం ముందు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వారు చేసిన సేవలు కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండటానికి సోనియా గాంధీ ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కోసము చేసిన సేవలు ఇప్పటికీ మరువలేమని తెలిపారు. ప్రధానమంత్రి పదవిని కూడా త్యాగం చేసి పార్టీ కోసమే పని చేసిన మహనీయురాలు సోనియా గాంధీ అని తెలిపారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ, పనికి ఆహార పథకం, ఉపాధి హామీ, నిరుద్యోగం నీటి ప్రాజెక్టు రైతుల రుణమాఫీ డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను ఇస్తూ ప్రజల హృదయాలను ఆకట్టుకున్నారని తెలిపారు. వారు చేసిన కృషి ఫలితమే నేడు కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజా రిటీతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని హర్షం వ్యక్తం చేశారు.

రాజీమార్గమే రాజమార్గం...

- సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి

విశాలాంధ్ర-ధర్మవరం: రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి, జూనియర్ సివిల్ జడ్జి శివపార్వతి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మూడు కోర్టులలో జాతీయ మెగాలోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా జడ్జి ఆదేశాల మేరకు నిర్వహించారు. అనంతరం జడ్జీలు మాట్లాడుతూ జాతీయ మెగాలోక్ అదాలతో విజయవంతం చేసిన వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. లోక్ అదాలత్‌లో అన్ని వర్గాల వారికి న్యాయం చేయడమే మా లక్ష్యము అని వారు తెలిపారు. లోక్ అదాలతో ఇచ్చే తీర్పు తుదితీర్పు అవుతుందని తెలిపారు. కచ్చిదారులు క్షణికమైన ఆవేశంలో కేసులు పెట్టుకోవడం, కోర్టు చుట్టూ తిరగడం సరైన పద్ధతి కాదని, తగాదాలు జరిగినప్పుడు మంచి ఆలోచనతో మంచి మార్గాన్ని మాత్రమే ఎన్నుకోవాలని తెలిపారు. అనంతరం నేటి జాతీయ మెగా లోక్ అదాలత్ 332 కేసులు పరిష్కారం కావడం జరిగిందని వారు తెలిపారు. అందులో విడాకుల కేసులు 4, బ్యాంకు రుణాల కేసులు 47,(రెండు లక్షల 19 వేల 110 రూపాయలు), సివిల్ కేసులు మూడు (17 వేల 140 రూపాయలు), చెక్ బౌన్ కేసులు రెండు (1 లక్ష 49 వేల 726 రూపాయలు), తగాదాల కేసులు 53, ఎక్సైజ్ కేసులు 52, పెట్టి కేసులు 163 (1 లక్ష 36 వేల 990 రూపాయలు) మొత్తం వేసి 332 కేసులు తుది తీర్పుగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ కమిటీ వారు తోపాటు సీనియర్, జూనియర్, న్యాయవాదులు, కోర్టు పరిధిలోని పోలీస్‌శాఖ పాల్గొన్నారు.

సర్పంచుల డిమాండ్లను నెరవేర్చకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు

ఉమ్మడి అనంత జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్

విశాలాంధ్ర-ధర్మవరం: సర్పంచుల అధికారాలను వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని సర్పంచుల డిమాండ్లను వెంటనే నెరవేర్చకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ఉమ్మడి అనంత జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ తెలిపారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులతో పాటు ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. టిడిపి హయాంలో గ్రామీణ ప్రాంతాలలో ఎంతగానో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, వైసిపి పాలనలో గ్రామాలు అభివృద్ధి లేక కుంటుపడుతున్నాయని తెలిపారు. గ్రామాలలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలు గుంతల మయమైన మట్టిరోడ్లే ఉండడం దారుణమన్నారు. వీధిలైట్లు లేక వీధులన్నీ అంధకారంలో ఉండడం ప్రభుత్వానికి పట్టలేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇటీవల 14.15 ఆర్థిక ఫైనాన్స్ నిధులను కూడా లాగేసుకొని నవరత్నాల పథకాలకు వాడుకోవడం సమంజసమేనా అని ప్రశ్నించారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే తప్పకుండా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యుడు ఇస్మాయిల్, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి ముత్యాలప్ప, నియోజకవర్గ కన్వీనర్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ మద్దిలేటి, నాయకులు నాగూరు హుస్సేన్, రామాంజనేయులు, మాజీ సర్పంచులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

యోగ బాల బాలికలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ధర్మవరం: యోగా అసోసియేషన్ కమిటీ వారు స్టేట్ యోగ కాంపిటీషన్‌లో పాల్గొనున్న 19 మంది బాల బాలికలకు ఫలహారం చార్జీలకు ఆర్థిక సహాయాన్ని అందించారని అధ్యక్షుడు గాజుల సోమేశ్వర్ రెడ్డి, ధర్మవరం యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కరెంటు ఆది, తిరుమలేష్ తెలిపారు. శనివారం మాట్లాడుతూ సత్యసాయి జిల్లా నుంచి 19 మంది గుంటూరులో జరిగే ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో స్టేట్ యోగా కాంపిటీషన్లో పాల్గొనడం జరుగుతోందని తెలిపారు. యోగ ప్రాముఖ్యతను గుర్తించి బాల బాలికలకు అవసరమయ్యే రవాణా ఖర్చు,భోజనం తదితరాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బారాయుడు, సహకార దర్శి ఈశ్వరయ్య, ఆర్గనైజర్ నరసింహులు, యోగ మాస్టర్లు మల్లేశు, ప్రభావతి పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సహాయం ..



విశాలాంధ్ర-ధర్మవరం: శాంతినగర్‌లోని మైనారిటీ వర్గానికి చెందిన ఇలియాజును వైసీపీ నాయకులు బాకీ డబ్బులు ఇవ్వలేదని బెదిరించడంతో ఇలియాజ్ ఆత్మహత్యాయత్నకు పాల్పడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగింది. తదుపరి డిశ్చార్జ్ ఇంటి దగ్గర ఉన్న ఇలియాజును మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు వారి ఇంటికి వెళ్లి ఇలియాజును పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిజెపి పట్టణ అధ్యక్షులు డిష్ రాజు ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అన్ని వర్గాల వారిపై దాడులు జరపడం బెదిరించడం వైసీపీకి మామూలైందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రాప్తాటి రాము, దుస్సా కృష్ణ, గోట్లూరు చంద్ర, నారాయణస్వామి యాదవ్, బోడిగల గిరిధర్, నబిరసూల్, లాయర్ దస్తగిరి,చింతా జగదీష్, పండగ హరి, సిద్దయ్య గుట్ట హరి, చిదంబరయ్య పాల్గొన్నారు.

కిటకిటలాడిన ఖాద్రీశుని ఆలయం

విశాలాంధ్ర-కదిరి: ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.పవిత్ర కార్తీక మాసం(రెండశనివారం) సెలవ దినములు కావడంతో కర్నాటక రాష్ట్రములోని వివిధ ప్రాంతం నుండి అధికంగా వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఆలయంలో కార్తీక దీపాలు వెలుగించి ఆఖండ భజనలు, సంకీర్తనలు నిర్వహించారు. స్వామివారికి తలనీలాలు, తులాభారం మొక్కులు చెల్లించారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గానికి సంబంధించిన 5 మండలాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కేటి శ్రీధర్ సమక్షంలో నియోజకవర్గం ఇంచార్జ్ శంకరన్న అధ్యక్షతన ప్రకటించారు. పెనుకొండ పట్టణ అధ్యక్షుడిగా పెప్సీ నిసార్ అహ్మద్, మండలాధ్యక్షుడిగా నరహరి, రొద్దం మండల ప్రెసిడెంట్ ప్రకాష్‌రెడ్డి, గోరంట్ల మండల ప్రెసిడెంట్‌గా లక్ష్మీనారాయణ, పరిగి మండల ప్రెసిడెంట్‌గా ఈశ్వరప్ప, సోమందేపల్లి మండల ప్రెసిడెంట్ గంగాధర్‌లను నియమించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గం ఇం చార్జ్ నరసింహులు పాల్గొన్నారు. ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు.

నిరుద్యోగులకు ఎన్నికల ఎర...

విశాలాంధ్ర-పెనుకొండ: నిరుద్యోగులకు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నోటిఫికేషన్ల పేరుతో ఎరవేయడం మోసం కాదా అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత అన్నారు. శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ మాట్లాడుతూ నాటి ఎన్నికల్లో ఏటా జనవరిలో లక్ష ఉద్యోగాలన్న జగన్.. ప్రస్తుతం ఎన్నికలు దగ్గర పడుతుండటంతో మరో కొత్త జగన్నాటకం ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ జగన్ కళ్ళకు నిరుద్యోగుల కష్టాలు ఇన్నాళ్లు కనబడలేదా అని ప్రశ్నించారు. పరీక్షల సన్నద్ధానికి సమయం కూడా లేకుండా, ఫిబ్రరిలో పరీక్షలు నిర్వహించడం వెనుక జగన్ ఎన్నికల ఫీట్ తప్ప నిరుద్యోగులు పట్ల ఏమాత్రం కనికరం లేదన్నారు. ప్రతిఏటా మెగా డీఎస్సీ ఇస్తానని ఒక నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. యువత నిరుద్యోగులు మేల్కొలను ప్రభుత్వంపై తీవ్రం గా మండిపడ్డారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలు.. చోద్యం చూస్తున్న పోలీసులు..

విశాలాంధ్ర-కొత్తచెరువు: రైతుల వ్యవసాయ బోరు బావులు వద్ద కేబుల్ వైర్లు వరుస దొంగతనాలు జరుగుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరకుంటపల్లి, పోతల కుంట, పాత దేవరపల్లి, కొత్త దేవరపల్లి గ్రామాలలో వ్యవసాయ మోటార్లకు అమర్చిన విద్యుత్ కేబుల్ వైర్లును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తున్నారు. శుక్రవారం రాత్రి మరకుంటపల్లి, పోతల కుంట, గ్రామాలకు చెందిన 20 మంది రైతులకు చెందిన కేబుల్ వైర్లును దొంగలు అపహరించారని రైతులు నంజప్ప మారుతి నారాయణస్వామి రామ్‌రెడ్డి మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా ప్రజాయోజనం లేకుండా పోయిందని, దొంగలను పట్టించినా తూతూ మంత్రంగా విచారణ చేపట్టి పోలీసులు వదిలేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దొంగలను పట్టుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

- సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బలో గత నాలుగు వారాలుగా నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా లోనే మేజర్ పంచాయతీలో పెద్ద పంచాయతీగా పేరుగాంచి సుమారు ఇరవై వేల జనాభా క లిగిన, ముదిగుబ్బ పట్టణంలో చాలా ప్రాంతాల్లో తరచు తాగునీటి సమస్య ఏర్పడుతుండడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కాగా ఇటీవల కాలంలో ఈ పట్టణానికి నీటి సరఫరా అయ్యే పైప్ లైన్ మరమ్మతులు చేస్తున్నామని , కొత్త లైన్ వేస్తున్నామనే తదితర కారణాలతో పంచాయతీ వారు గత మూడు వారాల నుంచి తాగునీటి సరఫరా చేయకపోవడంతో, పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది ముఖ్యంగా గేటు కొట్టాలా కాలనీ, పాత ఊరు, రైల్వే గేట్ ఏరియా, తదితర ప్రాంతాలతో పాటు బస్టాండ్ ప్రాంతంలోని చాలా వీధుల్లో, సుమారు నెలరోజుల నుంచి కూడా నీటి సరఫరా సరిగా లేదన్నారు, స్థానికులు గత్యంతరం లేక అధిక ధరలు చెల్లించి నీటిని కొనాల్సిన దుస్థితి నెలకొందని సిపిఐ నాయకులు శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ వారికి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ నీటి సరఫరా చేయడంలో లేకపోవడం విచారకరమన్నారు, స్పందించకుంటే పట్టణ ప్రజలతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష

విశాలాంధ్ర-కదిరి: తాలూకా పరిధిలోని అగ్రిగోల్డ్ బాధితులతో కలిసి అగ్రిగోల్డ్ నియోజకవర్గ అధ్యక్షులు అత్తార్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో సత్యగ్రహ దీక్షలు చేపట్టారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్యాలయ వద్ద జరిగిన దీక్షలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్, అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల ఆందోళన నేటిది కాదని, గత తొమ్మిదేళ్ల నుండి సిపిఐ సహకారంతో పోరాటాలు సాగిస్తున్నామని తెలిపారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం పేదల కడుపుకొట్టి విదేశాలలో జల్సాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారికి సహకరించడం అన్యాయమన్నారు. అగ్రిగోల్డ్ యాజమాన్యాన్ని అరెస్టు చేసి ఆస్తులు అమ్మి బాధితులకు న్యాయం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ, అగ్రిగోల్డ్ బాధితుల తల రాతలు మారడం లేదన్నారు.. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రానున్న ఎన్నిక లలో ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పి తీరుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయ కులు శేషం మహేంద్ర,దుగ్గిరెడ్డి, డైమండ్ ఇర్ఫాన్, షాకీరుల్లా ఖాన్, బాబ్జాన్, మస్తాన్, మాజీ కౌన్సిలర్ హనుమంతు, కాంగ్రెస్ నాయకులు షానావాజ్, నాగభూషణం కదిరప్ప పాల్గొన్నారు.

పెనుకొండ కోర్టులో మెగా లోక్ అదాలత్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కోర్టు ప్రాంగణంలో శనివారం మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రం లోక్ అదాలత్ చైర్మన్ శంకర్రావు మరియు జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ అధ్యక్షతన మెగా లోక్ ఆదాలత్ నిర్వహించారు, సభలో సీనియర్ సివిల్ జడ్జి శంకర్ రావు మాట్లాడుతూ లోక్ అదాలత్ కోర్టులో కేసులు పరిష్కారం చేసుకుంటే సత్వర న్యాయం జరిగి కక్షి దారులకు సమయం, డబ్బు కూడా వృథా అవ్వకపోవడమే కాకుండా, కోర్టు పీజులు కూడా వాపసు పొంది, జీవితం ఆనందమయం అవుతుందని, రాజీమార్గమే రాజమార్గమని తెలియ జేశారు. అదే విధంగా ఇరుపార్టీలు కలిసి కేసుల పరిష్కరించుకున్న ఎడల ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమాజంలో మంచి గౌరవప్రదంగా మెలగ వచ్చని,ఇలాంటి మెగా లోక్ అదాలత్ కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని తెలిపారు ఈ మెగా లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్, ప్రి లిటిగేషన్ కేసులు పరిష్కార మయ్యాయి.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, ఏజీపీ భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది శివశర్మ, మోహన్ నాయక్, నాగిరెడ్డి, తదితర న్యాయవాదులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 10, డిసెంబర్ 2023

ప్రభుత్వ విప్ కాపు కుట్రలు మానుకోవాలి

• టీడీపీకి చెందిన ఓట్ల తొలగింపునకు పెద్ద కుట్ర • కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి కాలువ ఆగ్రహం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి రాయదుర్గం నియోజవర్గంలో టిడిపికి చెందిన ఓట్లను తొలగించే పెద్దకుట్ర పన్నుతున్నారని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, క్లస్టర ఇంచార్జిలు, యూనిక్ ఇంచార్జులు, బీఎల్ఏలు జాగ్రపడాలని మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు అన్నారు. తాడిపత్రి నుంచి తాడిపల్లె వరకు ఓట్లు తొలగించేందుకు పెద్ద కుట్రలు చేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. శనివారం బొమ్మనహాళ్ మండలంలోని ఎలెలినగర్ గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ ఇలరాంరెడ్డి అధ్యక్షతన బాబు మ్యారిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చర్చించడంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వైసీపీ నేతలు తమ అనుకూలమైన వారిని వాలంటీర్లుగా పెట్టుకుని టీడీపీ ఓట్లు ఎవరేస్తారు అనే వారిని గుర్తించి ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని హుషారుగా ఉండాలన్నారు. కళ్ళుహెరాళ గ్రామంలో పాటిల్ నాగరాజు కుటుంబానికి చెందిన సౌమ్య అనే వాలంటీర్ ద్వారా ఓట్లను తొలగించే కుట్ర జరుగుతుందన్నారు. కాపు రామచంద్రారెడ్డి అడ్డదారిలో కుట్లను తొలగించడంలో అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడని ప్రతిఒక్కరూ ఓటర్ల జాబితాను కాపాడుకోవాలని కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి చేస్తున్న అక్రమాలను బహిర్గతం చేయాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని తెలిపారు. కాపు రామచంద్రారెడ్డి నేమకల్లు ప్రాంతంలో కొండలను అక్రమ తవ్వకాలు చేసి కోట్లాది రూపాయలు కూడగట్టుకున్నారన్నారు. క్వారీకి చెందిన రూ.2 కోట్లు బకాయిలు ఎగ్గొట్టి కొండ కొలతల కోసం. అదికారులు వస్తే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండతో వారిని

వెనక్కి పంపించారని విమర్శించారు.

అవినీతి మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడును జైల్లో పెట్టిన ఈ పైకో ప్రభుత్వాన్ని ఓడించాలని కాలవ శ్రీనివాసులు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి ఉంటే ఉంతకల్లు పెద్ద రిజర్వాయర్ ఒక మహర్షకు వచ్చేదని కాలువ శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, మార్కెట్యార్డు మాజీ చైర్మెన్ చంద్రహస్, మాజీ జడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున, క్రస్టర్ కెన్వీనర్ మాలపాటి దనుంజయ్. తెలుగురైతు అధ్యక్షులు యర్రగుంట వెంకటేశులు. సీసంపర్ నాయకులు అప్పారావు, పయ్యావుల మోహన్, ఎస్పీ నాగరాజు, గోరంట వెంకటేశులు, సొల్లాపురం బాబు, శివ శంకరరెడ్డి నవీన్, పల్లి తిప్పేస్వామి, కావలి రాము, తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు శ్యామల పాల్గొన్నారు.

చెరువు కట్టపై ముల్లకంపలు తొలగింపు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే బుక్కపట్నం రోడ్డులో నడిమి కొండ నుండి శివాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల కంప చెట్లను టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ శనివారం తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది అక్కడ పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగాయి. ఎన్ని జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆయన సొంత నిధులతో ఈ తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనితో ఆయన్ని పలువురు వాహనదారులు ప్రజలు

అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యద్ భాష, జెసిపి శ్రీనాథ్ పాల్గొన్నారు.

కొండాపురంలో వీరగల్లు శాసనం గుర్తింపు

విశాలాంధ్ర-గోరంట్ల: జిల్లాలోని గోరంట్లకు 8 కిలోమీటర్ల దూరంలోని కొండాపురంలో ప్రాచీన వైష్ణవాలయం, పెద్ద వీరగల్లు-శాసనాన్ని గుర్తించినట్టు చరిత్ర కారుడు మైనాస్వామి శనివారం తెలిపారు, కొండాపురం గ్రామానికి తూర్పు వైపున ఒక వైష్ణవాలయం పూర్తిగా పాడుబడిన స్థితిలో ఉండడాన్ని గుర్తించినట్లు చెప్పారు. విజయనగర సామ్రాజ్య కాలంలో ఆ గడి కట్టించినట్టు నిర్మాణ రీతిని బట్టి చెప్పవచ్చని మైనా స్వామి పేర్కొన్నారు. వైష్ణవాలయాన్ని పునర్ నిర్మించడానికి కొండాపురం ప్రజలు కృషి చేయాలని కోరారు. గ్రామస్థులు ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని, రాష్ట్ర దేవాదాయ శాఖ లేదా పురావస్తు శాఖ వారిని సంప్రదిస్తే..గుడి పునరుద్ధరణకు మార్గం సుగమం అవుతుందని ఆయన వివరించారు. వైష్ణవ గుడి సమీపంలోని పొలంలో ఒక పెద్ద వీరగల్లు పడి ఉండడాన్ని చారిత్రక పరిశోధకుడు గుర్తించారు. వీరగల్లులో శివలింగం-నంది, వీరుల బొమ్మలు, శాసనం ఉన్నాయి. వాటిని పరిశీలించిన పిమ్మట వీరగల్లు విజయనగర కాలానికి చెందినదని చరిత్రకారుడు పేర్కొన్నారు. విజయనగర చక్రవర్తి సదాశివరాయలు పెనుకొండ చెన్నకేశవాలయానికి భూదానమిస్తూ కొండాపురంలో శాసనాన్ని రాయించాడు. నాయంకర కార్యకర్త దళవాయి కృష్ణమ నాయకుడు చెర్నూరు గ్రామాన్ని సామాన్య శకం 1543లో దానమిచ్చినట్టు శాసనం చెబుతున్నదని మైనా స్వామి విశ్లేషించారు.



శాసనాలను చూపుతున్న చరిత్రకారుడు మైనాస్వామి

శాసనం: వైష్ణవి ఆలయానికి ఎదురుగా ఒక పెద్ద గుండుపై శాసనాన్ని చెక్కారు. పెనుకొండ కోట ఉత్తర ప్రవేశ ద్వారం వద్ద గల చెన్నకేశవ స్వామి సన్నిధికి భూదానం చేసినట్టు శాసనం చెబుతున్నది. నాటి చెర్నూరు, గ్రామాన్ని పెనుకొండ గుడికి దాన మిచ్చిన సంగతిని కొండాపురం శాసనం వివరిస్తున్నది. విజయనగర సామ్రాజ్యాన్ని సదాశివ రాయలు పాలిస్తున్న కాలంలో నాయంకర కార్యకర్త అయిన దళవాయి క్రిష్ణప్ప నాయ కుడు (దళవాయి చెన్నమ నాయ కుని కుమారుడు) సామాన్య శకం 1543లో శాసనాన్ని రాయించాడు. శాసన రాత-భాష కన్నడంలో ఉంది.

స్వస్తిశ్రీ జయభ్యుదయ శాలివాహన శకవర్షంబులు 1465 నందు తదుపరి వర్తమానకే సలువ శోభకృతు సంవత్సరద వైశాఖ శుద్ధ 15లు శ్రీమన్ మహారాజాధిరాజ రాజపరమేశ్వర వీర ప్రతాప వీర సదాశివదేవ మహారాయరు రత్న సింహాసనా రూఢరాగి పృథ్వి స్థిర సామ్రాజ్య గేయుత యిరలు" అంటూ శాసనం పలు విషయాలను వెల్లడిస్తున్నది. ఆంగ్ల సంవత్సరం ప్రకారం 1543 ఏప్రిల్ 19వ తేదీ గురువారం భూమిని దానం చేశారు. గోరంట్ల పరిసరాల్లో నాయంకర-అమరనాయంకర పరిపాలన విధానాలు, దళవాయి క్రిష్ణప్ప నాయకుడు పూర్వీకుల పేర్లు తదితర అంశాలను శాసనంలో పొందుపరిచారు. శాసనం ఎడమ వైపున చంద్రుడు-సూర్యుని బొమ్మలున్నాయి. కింది వైపున చక్రము-శంఖు వున్నాయి. పక్కనే ఆంజనేయ స్వామి బొమ్మను చెక్కారు.

వర్షాలు లేక వేలాది ఎకరాల్లో ఎండిపోయిన పప్పు శెనగ పంట

వర్షాలు లేక ఎండిపోయిన పప్పు శెనగ పంట

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు వజ్రకరూరు మండలాల్లో నల్లరేగడి భూములలో రబీ సీజన్లో రైతులు సాగు చేసిన పప్పు శెనగ పంట వర్షాలు రాక పోవడంతో పంటలు మొత్తం దెబ్బతిన్నాయి. వేలాది ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేల పెట్టుబడులు పెట్టి పంటను రైతులు సాగు చేశారు. రైతులు విత్తనం వేసేటప్పుడు సరైన వర్షం రాకపోవడంతో భూమిలో తేమ శాతం తక్కువగా ఉన్నప్పటికీ కూడా రబీ సీజన్ గడువు వెళ్లిపోతుందని వర్షాలు వస్తాయన్న ఆశతో రైతులు వేలాది ఎకరాలు పప్పు శనగ సాగు చేశారు. అయితే పంట విత్తి నెల రోజులు కావస్తున్నప్పటికీ వర్షాలు రాకపోవడంతో పంట ఎండిపోయింది. ఖరీఫ్ సీజన్లో కూడా వర్షాభావ పరిస్థితులు వల్ల వేరుశనగ, పత్తి, కంది మొక్కజొన్న తదితర పంటలు దిగుబడి రాలేదు. రబీ సీజన్లో అయినా సకాలంలో వర్షాలు కురిసి పంటలు మంచి దిగుబడి వస్తాయన్న ఆశతో ఉన్న రైతులకు నిరాశే మిగిలింది. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను గుర్తించి పరిహారం ఇవ్వాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వ్య.కా.సం మహాధర్నాను జయప్రదం చేయండి ..

సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: విజయవాడ ధర్నా చౌక్లో ఈ నెల 14న జరుగుతున్న వ్య.కా.సం మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో సిపిఐ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం పనిదినాలు పెంచాలని కోరారు. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడు అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామం ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ ప్రారంభించారన్నారు. వ్యవసాయ కార్మిక కుటుంబానికి 100 రోజులు పని దినాలు కల్పిస్తూ వచ్చిన చట్టం వల్ల చాలామంది నిరు పేదలు లబ్ధి పొందారు కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తగ్గిస్తోందన్నారు. 110.56 కోట్ల ఉపాధి హామీ వేతనాలు బకాయిలు ఉన్నాయని, స్వయాన కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి తెలిపారన్నారు. ఒక ప్రశ్నకు ఆమె లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారని, 2023 నవంబర్ 29 వరకు ఏపీకి 110.56 కోట్లు వేతనాలు సంబంధించిన బకాయి పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు సంబంధించి డబ్బులు సకాలంలో ఇవ్వడం లేదన్నారు. దీనివల్ల అనేక మంది ఉపాధి కూలీలు ఇబ్బంది పడడం జరుగుతోందన్నారు. 2009 లో యూపీఏ 2 ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ పథకానికి సరైన నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఈ చట్టం ప్రారంభం లో 90 శాతం నిధులు కూలీలు చేయగలిగే పనులకు నిధులు కేటాయించారని, కానీ ఇప్పుడు కూలీలు ప్రారంభ దశలో రూ.80లు ఈ పథకం దేశవ్యాప్తంగా 715 జిల్లాల్లో 2,69,520 పంచాయతీల్లో పథకం అమలు జరుగుతున్నదన్నారు. సుమారు 16 కోట్ల కుటుంబా లకు జాబ్ కార్డు ఇచ్చారని, ప్రస్తుతం 80 రూపాయలు 245 కూలీ పెంచారు కానీ కేంద్రం 90 శాతం ఉన్న పనులను 80శాతం కుదించి మెటీరియల్ కాంపోనెంట్ 40% పెంచి కాంట్రాక్ట్ జేబులు నింపి పేదల కడుపుకొడుతున్నారన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం పేదల కోసం వచ్చిన ఈ చట్టానికి కేంద్రం చేయూతనిస్తూ బడ్జెట్ పెంచి పేదకూలీలను ఆదుకోవాలని, ఈ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరింపజేసి పేద కుటుంబాలకు 200 రోజులు పని దినాలు రూ.600లు కూలి పెంచాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి గురుస్వామి, నరసింహులు, రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, వ్యకాసం నాగరాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర-పుట్టపర్తి : మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లెలో శనివారం అమ్మినేని శారదమ్మ మృతి చెందడంతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పుట్టపర్తి పట్టణంలోని కుమ్మరిపేటలో నివసించే మైనార్టీ సెల్ నాయకుడు చిన్న కుల్లాయప్ప తల్లి ఫాతిమా మరణ వార్త తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతురాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఏపీ రైతు సంఘం మండల కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని ఏఐటీయూసీ ఆఫీస్ లో శనివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాల స్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జేవీ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేవి రమణ మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలో ఖరీఫ్ సీజన్లో రైతులు పెట్టిన పంటలు సరైన సమయంలో వర్షాలు రానందున పూర్తిగా నష్టపోవడం జరిగినదని, పండిన అరాకోర పంటలకు మార్కెట్ సౌకర్యం లేక మధ్య దళారుల ద్వారా పూర్తిగా నష్టపోవడం జరిగినదని, ప్రభుత్వం కరువు సహాయ చర్యలు ఇంతవరకు చేపట్ట నందుకు రైతులు వలసలు బాట పట్టినారని కావున రైతులను ఆదుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాగు సాయమను పెంచాలని , రైతులకు ఇస్తున్న 13500 ఏ మాత్రం సరిపోవడం లేదని, కావున సాగు సాయమును పెంచాలని ముఖ్యంగా స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, బ్యాంకులో ఉన్న రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని, వడ్డీ లేని కొత్త రుణాలను మంజూరు చేయాలని, హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని, బోర్లు ఇంకి పోకుండా చర్యలు చేపట్టాలని, రైతులకు అవసరమైన విత్తనాలను ఎరువులను క్రిమిసంహారక మందులను పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా బి.ఆంజనేయులు, తిమ్మయ, ఉపాధ్యక్షులుగా సంజీవప్ప సహాయ కార్యదర్శి ఆంజనేయులు కమిటీ సభ్యులుగా నరసింహులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షులు నాగరాజు, అంజన్ రెడ్డి, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ ముందర అపరిశుభ్రత ..

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని బీసీ కాలనీలో ఉన్న బీసీ హాస్టల్ ముందర డ్రైనేజీ కాలువ లేకపోవడంతో కాలనీలోని మురికి నీరు అక్కడికి వచ్చి నిల్వ చేరుతూ దుర్వాసన వస్తున్నదని, దీంతో హాస్టల్ విద్యార్థులు పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు శంకర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం డ్రైనేజీ నీటిని పరిశీలించారు. ఈ హాస్టల్లో 125 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడ మురుగనీరు నిలువ ఉన్నందున హాస్టల్లోకి పాములు వెళుతున్నాయని, ఇక్కడ దోమలు అధికంగా ఉండడంతో చాలామంది విద్యార్థులు జబ్బులకు గురవుతున్నారన్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపినా పట్టించుకోలేదన్నారు. అధికారులు స్పందించి సీసీ రోడ్డు వేసి డ్రైనేజీ కాలువ నిర్మించాలని కోరారు.

వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం..

విశాలాంధ్ర-ఉరవకొండ: పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్కుమార్, అర్చకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే ధర్నా.

- టీడీపీ మాజీ వైస్ చైర్మన్ మహబూబ్ బాషా

విశాలాంధ్ర-రాయదుర్గం,రూరల్: ఆగిన అభివృద్ధి పనులు పూర్తి చేయకపోతే మున్సిపల్ ఆఫీస్ వద్ద దీక్ష చేపడతానని టిడిపి మాజీ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా హెచ్చరించారు. రాయదుర్గం పుర పాలక సంఘం పరిధిలో కొత్త సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు అటకెక్కాయి. నిర్మాణ దశలో ఉన్న పనులు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైస్ చైర్మన్ వలిబాషా ప్రాతినిధ్యం వహిస్తున్న 5వ వార్డులోని చాకలివీధి, ఓభుళాచారి రోడ్డు జమ్మానుహావీధిలో రెండు నెలల క్రితం సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తామని ఇళ్లముందు మెట్లు ఇతర నిర్మాణాలు జెసిబిలతో తొలగించారన్నారు.

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని బొమ్మనహాళ్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు శనివారం బాబు ష్యూరిటి భవిష్యత్గారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున మాట్లాడుతూ వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారికి ఏడాది 15000 రూపాయలు,ఆడబిడ్డనిధి క్రింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500లు, దీపం పేరుతొ ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 20 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం తదితర పథకాలతో ప్రతి ఇంటికి ఏడాదికి రూ.1,22,000లు ఆర్థిక సాయం చేయబోతున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్మేళాకు విశేష స్పందన లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ కంపెనీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం వివిధ కళాశాల నుండి 830మంది ఆశావహులు హాజరయ్యారని కళాశాల కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వీ.క్రిష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవింద్ర రెడ్డి తెలిపారు. వారు మట్లాడుతూ చాలామంది యువతి, యువకులు వారి చదివిన చదువులకు సరైన ఉద్యోగ అవకాశం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారని, దీంతోపాటు వారి కుటుంబ పోషణ కూడా కష్టంగా ఉంటుందన్నారు. ఇలాంటి సమయంలో జాబ్మేళా నిరుద్యోగులకు మంచి అవకాశమన్నారు. ఇంటర్వ్యూలు, గ్రూపు డిస్కషన్ లో ప్రతిభ కనబరచిన 230 మందికి ఉద్యోగాలు సాధించారన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎండీ వెన్నపూస రమాకాంత్రెడ్డి, సీ.ఈ.ఓ ఆనంద్కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సూర్యశేఖరరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎంఎస్ఎంఏ కార్యక్రమం

విశాలాంధ్ర-పరిగి: పరిగి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ స్వరూప రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృ వందన అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు రక్త పీడన, మధుమేహ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ స్వరూప రెడ్డి మాట్లాడుతూ గర్భవతులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, ఐరన్ సమృద్ధిగా కలిగిన ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. గర్భవతులు డాక్టర్లు సూచించిన ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ప్రసవాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా చూసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భవతులకు, సహాయకులకు కలిపి మొత్తం 108 మందికి దివ్య ఎడ్యుకేషనల్, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు ఉచితంగా పౌష్టికాహార భోజన సదుపాయాన్ని కల్పించారు.

రఘువీరా రాజకీయ వారసుడు సుధాకర్...

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర మండలంలోని గంగలవాయి పాళ్యం గ్రామ పంచాయతీలో గల నీలకంఠాపురం, నీలకంఠాపురం ఎస్సీ కాలనీ, గంగలవాయి పాళ్యం, బంద్రేపల్లి, బచ్చలయ్యపాళ్యం, కొలిమిపాళ్యం, ముద్దారెడ్డిపాళ్యం, సిద్ధాపురం, గ్రామాలలో ప్రజా ఆశీస్సులు కోరుతూ కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో మొదటిగా నీలకంఠాపురం పంచముఖి శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షులు. సిడబ్ల్యూసి సభ్యులు ఎన్ రఘువీరారెడ్డి సతీమణి సునీత రఘువీర్ను సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ ప్రజా ఆశీస్సులు కోరుతూ కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరగా తక్షణమే ఆశీర్వదించి మాట్లాడుతూ మనందరి ప్రియతమ నాయకుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి ప్రియ శిష్యుడు రఘువీరారెడ్డికి రాజకీయ వారసుడుగా ప్రకటించారు. అలాగే గంగల వాయిపాళ్యం గ్రామ పంచాయతీలలో అత్యధిక మెజారిటీ తో మా పంచాయతీ ప్రజలు గెలిపించబోతున్నారని తెలిపారు.అలాగే గ్రామపం చాయతీ ప్రజలతో మాట్లాడుతూ మన ఇంటిని గెలిచి రచ్చ గెలుద్దామని.. ముందుగా మా గ్రామపంచాయతీ నుండి అత్యధికంగా ఓట్లు వేసి వేయించి రఘువీరుడి వారసుడిని గెలిపించాలని కోరారు. స్థానిక నాయకుడు అనిల్బాబు ఆధ్వర్యంలో గంగలవాయిపాళ్యం గ్రామ పంచాయతీలోని కాంగ్రెస్ శ్రేణులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంగలవాయి పాళ్యం ప్రభాకర్రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నరసింహమూర్తి, అనిల్బాబు వైస్ సర్పంచ్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంజునాథ్, సర్పంచ్ కళావతమ్మ, అజ్జప్ప, తమన్న, సోమశేఖర్రెడ్డి, శంకర్రెడ్డి, అశ్వత్రెడ్డి, శీనప్ప మడకశిర టౌన్ ప్రెసిడెంట్ బాబుప్రసాద్, గుడిబండ మండలంలోని కాంగ్రెస్ నాయకులు పెన్న దాసప్ప, రామలింగప్ప పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదినం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులో పాత ఆంధ్ర బ్యాంకు వద్ద కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బెల్లం నజీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అక్కడ కేక్కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కోసం ఆమె చేసిన సేవలు మరువలేని అన్నారు. అనంతరం స్వీట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, మారాల ఓబులేసు, వజీర్, మోహన్, ముస్తఫా, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.